క్లుప్తంగా

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

కోడేరు: మండలంలోని గుండ్యవాల్యానాయక్ తండాలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద సోమవారం ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు లక్ష్మీకాంతచారి, వెంకటస్వామి, తుకారం, పాల్గొన్నారు.

రాకపోకలకు మార్గ సుగమం

తిమ్మాజిపేట: మండలంలోని నేరళ్లపల్లి నడుపులమ్మ చెరువు నిండిపోయి అలుగు పారడంతో రాకపోకలను నిలిపి వేసిన విషయం తెలిసిందే. అధికారులు స్థానిక ప్రజల సహకారంతో రాకపోకలను పునఃప్రారంభించారు. గ్రామ చెరువు కింది భాగంలో నేరళ్లపల్లి నుంచి బుద్ధసముద్రం, ఆవంచ, రాళ్ల చెరువుతండా, జడ్చర్ల మండలం నసురుల్లాబాద్ గ్రామాల మీదుగా ప్రతి నిత్యం ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలలో విద్యార్థులు, ప్రయాణికులు వెళ్తూ ఉంటారు. కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో గ్రామ నడుపులమ్మ చెరువు పూర్తి స్థాయిలో నించి అలుగు పారుతోంది. నీటి ప్రవాహం ఉధృతంగా ఉండడం వల్ల రోడ్డుకు అడ్డంగా కంప, ట్రాక్టర్లు, జేసీబీలు పెట్టి రాకపోకలను నిలిపి వేశారు. వర్షాల వల్ల ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించడంతో తహసీల్దార్ రామకృష్ణయ్య చొరవ, గ్రామస్తుల సహకారంతో అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి మీద నుంచి మొరం వేసి రాకపోకలను మళ్లీ ప్రారంభించారు.

సస్యరక్షణ చర్యలతో చీడ పీడల నివారణ

వెల్దండ: సస్యరక్షణ చర్యలతో చీడ పీడల నివారించవచ్చని వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్దాపూర్, తుంకిబండతండా తదితర గ్రామాల్లో వరి, పత్తి పంటకు, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. పంటలకు సోకుతున్న చీడపీడల గురించి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పంటలను పరిశీలించారు. ఆయన రైతులు తదితరులు ఉన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలని నిరసన



కల్వకుర్తి రూరల్: పట్టణంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని సోమవారం పట్టణంలో వివిధ పార్టీల నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు నిరసన నిర్వహించారు. కన్యకా పరమేశ్వరి దేవాలయం నుంచి ర్యాలీగా ఆర్డీఓ కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీఓ జనార్దన్ రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు, పట్టణ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు శేఖర్, ప్రసాద్, నాయకులు శ్రీనివాస్, శ్రీధర్, రాజయ్య, బాలకృష్ణ, ఆంజనేయులు, సురేష్, పరమేశ్వర్, కృష్ణయ్య, ముత్యాలు, రాఘవేందర్, మనోహర్, తరుణ్, వీరేశ్, అప్పాయిపల్లి శ్రీనివాస్, కిషన్, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, రేష్మ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

అమ్రాబాద్: మహనీయుడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అమ్రాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రావఫ్‌కు వినతిపత్రం అందజేశారు. కల్వకుర్తి పట్టణంలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తు తెలియని దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆర్యవైశ్య సభ రాష్ట్ర మెంబర్ సంబు వెంకటరమణ, జూలూరి సత్యనారాయణ, వేణుగోపాల్, శ్రీనివాసులు ఉన్నారు.

వెల్దండ: పట్టణంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయంలో ఉన్న గాంధీజీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్‌కుమార్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఘన సన్మానం

కల్వకుర్తిరూరల్: మండలంలోని మర్చాలకు చెందిన డొక్క కృష్ణ ఇటీవల డాక్టరేట్ పట్టా పొందారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

వెల్దండ: మండల కేంద్రానికి చెందిన వసంతకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి రూ.25,500లు మంజూరు అయ్యాయి. సోమవారం బాధిత కుటుంబానికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి చెక్కు అందజేశారు. నిరంజన్, లింగంముదిరాజ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

పెద్దకొత్తపల్లి: మండలంలోని మారేడుదిన్నె గ్రామానికి చెందిన వెంకటేష్ భార్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీటీసీ మేకల గౌరవమ్మచంద్రయ్య మృతుడి భర్త వెంకటేష్‌కు రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.



తిమ్మాజిపేట మండలంలో అలుగు పారుతున్న నేరళ్లపల్లి నడుపులమ్మ చెరువు



తెలకపల్లి మండలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న చిలక వాగు

నిండిన చెరువులు, కూలిన ఇళ్లు



పెద్దకొత్తపల్లిలో అలుగు పారుతున్న గోపినేని చెరువు



ఐతోల్ సమీపంలో దుందభీ నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ బాదావత్ సంతోష్

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా సోమవారం ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. పట్టణంలోని కేసరి సముద్రం చెరువును, సిర్సవాడ గ్రామ పరిధిలో ప్రవహిస్తున్న దుందుభి నది ప్రవాహాన్ని కలెక్టర్ బాదావత్ సంతోష్, పరిశీలించారు. భారీ వర్షాల నేపథ్యంలో చెరువు తూము, అలుగు, ముంపు ప్రాంతాల వద్ద 24గంటలు సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఎండాబెట్ల గ్రామం నుంచి నాగర్‌కర్నూల్ పట్టణానికి రాకపోకలను పూర్తిగా నిలిపి వేయాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తాడూరు మండలంలోని ఐతోల్, సిర్సవాడ గ్రామాలను ఆయన సందర్శించారు. సిర్సవాడ గ్రామం నుండి వెళ్తున్న దుందుభీ వాగు దగ్గర ప్రత్యేకంగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. వాహనాలు, రాకపోకలు సాగించకుండా పికెటింగ్ ఏర్పాటు చేశారు. అకునెల్లికుదురు నాగదేవపల్లి దగ్గర వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. రాకపోకలను నిలిపి వేశారు. మండలంలోని పాపగల్ గోవిందాయపల్లి సిర్సవాడ మేడిపూర్ గ్రామాలను అనుసరించుకోని పారుతున్న దుందుబీ నది వరద నీరు వాగు రెండు వైపులా ఉధతంగా ప్రవహిస్తుంది. పోల్మూరు–గుట్టలపల్లి మధ్యన కాజ్‌వే కల్వర్టులు నిండుగా పారుతున్నాయి. బిజినేపల్లి మండలంలోని నందివడ్డెమాన్ చెరువు పూర్తిస్థాయిలో నిండింది. తిమ్మాజిపేట మండలంలోని నేర్ల పల్లి, నడుపులమ్మ చెరువు, ఎదిరేపల్లి గొని చెరువు, ఊరచెరువు, అమ్మ చెరువు నిండి అలుగులు పారుతున్నాయి. కుంటలు సైతం నిండిపోయాయి. పోతిరెడ్డిపల్లి కేఎల్ఐ కాలువ సమీపంలో వరద నీరు పారుతోంది. అచ్చంపేటలో పంటలలో వర్షపు నీరు నిలిచింది. రహదారులలో వరద ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పెద్దకొత్తపల్లి, తెలకపల్లి, ఉప్పునుంతలలో చెరువులు అలుగులు పారాయి.



పోతిరెడ్డిపల్లి కేఎల్ఐ సమీపంలో రోడ్డుపై పారుతున్న వరద




దొంతులగుట్ట తండా వద్ద కల్వర్టు పరిశీలిస్తున్న తహసీల్దార్ తదితరులు

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఉప్పునుంతల/చారకొండ/లింగాల: ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాల కారణంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అచ్చంపేట ఆర్డీఓ మాధవి అన్నారు. మండలంలోని వెల్టూరు సమీపంలో రోడ్డుపై ప్రవహిస్తున్న వరదనీటిని తహసీల్దార్ ప్రమీలతో కలిసి ఆమె పరిశీలించారు. వాహనదారులు, గ్రామస్తులు ఇబ్బందులు పడకుండ తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్‌కు సూచించారు. చారకొండ మండలంలోని సారంబండతండా పరిధిలోని దొంతుల గుట్ట తండా వెళ్లే రహదారిపై ధ్వంసమైన కల్వర్టును తహసీల్దార్ సునీత, ఎస్ఐ షంషోద్దీన్ పరిశీలించారు. లింగాల అప్పాయపల్లి, చెన్నంపల్లి, పద్మన్నపల్లి మార్గాలలో ఉన్న వాగులను ఎస్ఐ వెంకటేశ్వర్‌గౌడు పరిశీలించారు. హెచ్చరిక బోర్డులను, బ్యారికేడ్లను, సిబ్బందితో భద్రత ఏర్పాట్లను చేశారు. మండలంలోని జీల్లుపల్లి, శాయిన్‌పేట మార్గాలలో ఉన్న వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాక పోకలు నిలిచి పోయాయి.

పలుచోట్ల ఇళ్లు నేలమట్టం



దేవునేనిపల్లిలో..

అమ్రాబాద్/పెద్దకొత్తపల్లి: అమ్రాబాద్ మండలంలోని జంగంరెడ్డిపల్లి గ్రామానికి చెందిని మద్దెలవెంకటేశ్వర్లు, మంతిటి నారమ్మ, కల్ములలక్ష్మమ్మల పూరిళ్లు కూలిపోయాయి. పంచాయతి కార్యదర్శి రాజారాంనాయక్ కూలి ఇళ్లను పరిశీలించారు. పెద్దకొత్తపల్లిలో నాలుగు ఇళ్లు కూలాయని తహసీల్దార్ శ్రీనువాసులు తెలిపారు. దేవునేనిపల్లి గ్రామానికి చెందిన రమేష్ ఇల్లు పై కప్పు పూర్తిగా కూలింది. కల్వకోలు గ్రామంలో భారీ వృక్షం నేలకొరిగింది. పలుచోట్ల విద్యుత్ తీగలు తెగిపడ్డాయి.



అమ్రాబాద్ మండలంలో..

యూరియా సమస్య రాకుండా చర్యలు

నాగర్‌కర్నూల్: జిల్లాలో యూరియా సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామకృష్ణా రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావులతో కలిసి యూరియా, ఎరువుల లభ్యతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ బాదావత్ సంతోష్, పాల్గొన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, డివిజన్ వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, పరమేశ్వర్ రెడ్డి, డీలర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ వీడిన వారిని పట్టించుకోవద్దు



చారకొండ: పార్టీ వీడిన వారిని పట్టించుకోవద్దని బీఆర్‌ఎస్ సముద్రం లాంటిదని నీటి బిందువుల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని గువ్వల బాలరాజును ఉద్దేశించి నాగర్‌కర్నూల్ కల్వకుర్తి బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యేలు మర్రిజనార్దన్ రెడ్డి, జైపాల్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్‌లో సోమవారం బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గువ్వల బాలరాజుకు పార్టీ తగిన గుర్తింపును ఇచ్చినా పార్టీని వీడడం ఆయన విజ్ఞతకే వదిలేయలన్నారు. కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అంతకు ముందు సిర్సనగండ్ల సీతారామచంద్రాస్వామి దేవాలయంలో స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్‌ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే ఎడ్మకిష్టారెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు నివాళులర్పించారు. సమావేశంలో వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు, పార్టీ జిల్లా నాయకులు మనోహర్, మాజీ మున్సిపల్ చైర్మన్ తులసిరాం, మండల నాయకులు గజ్జె యాదయ్య గౌడ్, యాతం శ్రీను, మాజీ కోఆప్షన్ సభ్యులు సలీం , బొమ్మరమోని రమేష్, రామకృష్ణ, శ్రీశైలం, కమాలాకర్ రావు, అప్పల శేఖర్ గౌడ్, గుండె శ్రీను, చండిశ్వర్ గౌడ్ ఈదమయ్య, జగపతి, తిరుపతయ్య అయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్ష

అచ్చంపేట రూరల్: డ్రంకెన్‌డ్రైవ్‌లో ఇద్దరికి మూడు రోజులు జైలు శిక్ష, ఒకరికి రూ. 2100లు జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు. అచ్చంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలో భాగంగా పట్టుబడ్డ ముగ్గురిపై కేసు నమోదు చేయగా సోమవారం అచ్చంపేట జూనియర్ సివిల్ కోర్టులో హాజరుపర్చగా జడ్జి స్పందన ముగ్గురిలో ఇద్దరికి 3 రోజుల జైలుశిక్ష, ఒకరికి రూ. 2100 ఫైన్ విధించినట్లు ఎస్ విజయభాస్కర్ తెలిపారు.

సాహిత్య వ్యాసాలు ఆవిష్కరణ

కందనూలు: జిల్లా కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నెలపొడుపు సాహిత్య కళాపీఠం ఆధ్వర్యంలో కపిలవాయి లింగమూర్తి సాహిత్య వ్యాసాలు ఆవిష్కరించారు. కళాపీఠం అధ్యక్షుడు అశోక్‌బాబు, వనపట్ల సుబ్బయ్య, కందికొండ మోహన్, ఎదిరేపల్లి పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ విడుదల

తాడూరు: మండల కేంద్రంలో సీపీఐ 4వ మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆ పార్టీ నాయకులు శివశంకర్, వెంకటస్వామి ఆధ్వర్యంలో సోమవారం వాల్ పోస్టర్లను విడుదల చేశారు. నాయకులు స్వామి, కురుమూర్తి, రవి, సైదులు, సత్యం పాల్గొన్నారు.

ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసేందుకు కుట్ర

అచ్చంపేట రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఐసీడీఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి శంకర్‌నాయక్ ఆరోపించారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఐసీడీఎస్ ఉద్యోగులు, అంగన్‌వాడీ టీచర్లతో నిరసన చేపట్టారు. అనంతరం కార్యాలయంలోని ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్స్, వెల్ఫేర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని, ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్య అమలు నిర్ణయం సరికాదన్నారు.

సర్వాయి పాపన్న జీవితం అందరికీ ఆదర్శం



నాగర్‌కర్నూల్‌లో పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి



చారకొండ మండలం గోకారంలో పాపన్న విగ్రహం ఆవిష్కరిస్తున్న నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: సర్దార్ సర్వాయి పాపన్న జీవితం అందరికీ ఆదర్శమని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా క్లాస్ మెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ గోరటి వెంకన్న హాజరై పాపన్న విగ్రహానికి పూలమాల వేశారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో వెనుకబడిన తరగతుల శాఖ అధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్, కుల సంఘాల నాయకులు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. చారకొండ మండలంలోని గోకారంలో పాపన్న విగ్రహాన్ని తెలంగాణ పీసీసీ మెంబర్ అయిల్ల శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. కొల్లాపూర్, తెలకపల్లి, బిజినేపల్లి, తిమ్మాజిపేట, వెల్దండలలో పాపన్నగౌడ్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లయ్యగౌడ్, తిమ్మాజిపేట ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి, గౌడ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

ఉప్పునుంతల: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కోరారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం ఆధ్వర్యంలో చేపట్టిన చెస్ బోర్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండలంలోని 32 పాఠశాలలకుగాను 117 చెస్ బోర్డులను పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని అసంపూర్తిగా ఉన్న ముదిరాజ్ భవన నిర్మాణాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. రూ. 5 లక్షలు మంజూరీ చేస్తానని హామీ ఇచ్చారు. పాలమూరు ఎన్నారై ఫోరం సభ్యులు మాధవరం కరుణాకర్, చెల్ల శేఖర్, రవిప్రకాష్, రమేష్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ మాధవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం నీల శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లోనే శ్రీవిద్యను అమలు చేయాలి

కల్వకుర్తి రూరల్: ఐసీడీఎస్ బలోపేతం చేయడం కోసం ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీవిద్యను అంగన్‌వాడీ కేంద్రాల్లోనే అమలు చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ డిమాండ్ చేశారు. సోమవారం ఆర్డీఓ జనార్దన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్‌తో పాటు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడం కోసం నూతన విద్యా విధానం అమల్లోకి తెచ్చిందని విమర్శించారు. ఈ విధానాన్ని వ్యతిరేకించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఏపీ మల్లయ్య, జయమ్మ, శోభావతి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, నరసింహ, అలివేలు, శివలీల, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

నష్టపరిహారం ఇవ్వాలి

కోడేరు: మండలంలోని తీగలపల్లిలో జరుగుతున్న పాలమూరు, రంగారెడ్డి పథకంలో భాగంగా భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నర్సింహ డిమాండ్ చేశారు. సోమవారం తీగలపల్లిలో భూనిర్వాసితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా రిజర్వాయర్‌లో ముంపునకు గురైన రైతుల భూములకు కొంత మందికి నేటికీ నష్టపరిహారం డబ్బులు రాకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి పరిహారం డబ్బులు ఇవ్వాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. అనంతరం భూనిర్వాసితుల గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాజు, కార్యదర్శిగా చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా శివయ్య, స్వామితో పాటు మరికొంత మందిని సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి



నాగర్‌కర్నూల్ క్రైం: రోగులకు మెరుగైన సేవలు అందించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ రవికుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం కొల్లాపూర్, తెలకపల్లిలకు సంబంధించిన 108 వాహనాలను తనిఖీ చేశారు. పరికరాల పనితీరును పరిశీలించారు. 108 ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్, నాగర్ కర్నూల్ జిల్లా మేనేజర్ శ్రీనివాస్, 108 వాహన సిబ్బంది కురుమూర్తి, మధు, శ్రీకాంత్, నవీన్ కుమార్ పాల్గొన్నారు

మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డికి నివాళి



వెల్దండ: మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి వర్ధంతిని సోమవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, నిరంజన్, జంగయ్య, లింగం ముదిరాజ్, నిరంజన్, హన్మంత్, మోహన్‌రెడ్డి, ప్రభాకర్, ఆనంద్, భిక్షపతి, శంకర్, సత్యం, ప్రవీణ్, రవికుమార్, గెల్వయ్య, శేఖర్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

చారకొండ: మండలంలోని జూపల్లిలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి 5వ వర్ధంతిని నిర్వహించారు. డీసీసీ ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్య యాదవ్, మాజీ వార్డు సభ్యులు జంగయ్య, నాయకులు లింగయ్య గౌడ్, వెంకటయ్య గౌడ్, మల్లయ్య యాదవ్, బిక్కన్ , భగత్‌సింత్ యూత్ సభ్యులు రాజు యాదవ్, శ్రీకాంత్, తిరుపతి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

వ్యాపార లైసెన్సులు తీసుకోకపోతే చర్యలు

అచ్చంపేట రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపార దుకాణ యజమానులు కచ్చితంగా వ్యాపార లైసెన్సులు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మురళి కోరారు. కొన్నేళ్లుగా వ్యాపారం చేస్తూ మున్సిపల్ నిబంధనలు పాటించకుండా లైసెన్సు తీసుకోవడం లేదని దీంతో షోరూంను మూయించామన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి దుకాణాదారుడు, వ్యాపారస్తుడు లైసెన్సులు పొందాలన్నారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

బిజినేపల్లి: మండలంలోని నందివడ్డెమాన్‌లో జెడ్పీహెచ్ఎస్ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన ఉచిత కంటి శస్త్ర చికిత్సలు సోమవారంతో ముగిసింది. ఎన్ఆర్ఐ తిప్పిరెడ్డి రాంచంద్రారెడ్డి సహకారంతో చెన్నై యూనిట్‌కు చెందిన శంకర్ నేత్రాలయ మొబైల్ కంటి సర్జరీలు చేశారు. 500 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 53 మందికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేశారు.

భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలు



లింగాలలో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

లింగాల: మండల కేంద్రంలో సోమవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో బోనాల వేడుకలు నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, బైండ్ల వారి శక్తి పూనకాల మధ్య మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లారు. గ్రామ దేవత బొడ్రాయి చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించిన అనంతరం పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు రాజల్ యాదవ్, బుడ్డయ్య యాదవ్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బోనాల ఊరేగింపు

ఉప్పునుంతల: మండలంలోని జప్తీ సదగోడులో సోమవారం సాయంత్రం గ్రామస్తులు బోనాల ఉత్సవాలను నిర్వహించారు. బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. మొలకల బుట్లను పోచమ్మ అమ్మవారికి సమర్పించారు.

మొలకల బుట్టలు ఎత్తుకొని ..

కల్వకుర్తి మండలంలోని రఘుపతిపేట, తిమ్మాజిపేట అమ్మపల్లిలో పోచమ్మ బోనాలు వైభవంగా నిర్వహించారు. అమ్మపల్లిలో చిన్నారులు మొలకల బుట్టలు ఎత్తుకొని అమ్మవారిని దర్శించుకున్నారు.

హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి



కందనూలు: అమ్రాబాద్ మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర వసతి గృహ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు సరైన భోజనం పెట్టడంలేదని, విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా విద్యార్థులకు గుడ్లు ఇవ్వడం లేదని, హాస్టల్ వార్డెన్‌పై సమగ్ర విచారణ చేపట్టి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌజింగ్‌బోర్డు కాలనీలో గల ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థులతో పనిచేయిస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు విచారణ చేపట్టి తక్షణమే స్కూల్ గుర్తింపును రద్దుచేసి యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎండీ సయ్యద్, కార్తీక్, సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.